1

నవతెలంగాణ

నల్లగొండ

శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలోని సుర్కంటిగూడెంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించినట్టు సీపీఐ(ఎం) మండల కమిటి సభ్యుడు పంది నరేష్ తెలిపారు. సుర్కంటిగూడెంలో ఒక మోరీని సగం కట్టి వదిలేశారని, దాని వల్ల వర్షం నీరుతో పాటు ఇతర నీరు నిలిచి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దీంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం గాతు తీసి నాలుగు పైపులను ఏర్పాటు చేసి నీరు నిల్వకుండా చర్యలు చేపట్టారు. దీంతో సీపీఐ(ఎం) సభ్యులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సుర్కంటి మోహన్ రెడ్డి, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, అరూరి శంభయ్య, సుర్కంటి రాంరెడ్డి, అరూరి నరసింహ, మేడి యాదయ్య, సుర్కంటి నర్సిరెడ్డి, గోలి నరసింహ, పాపిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ప్రముఖులను కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని హైదరాబాద్ సెక్రటేరియట్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, ఒంటెపాక నక్షత్, పందిరి సతీష్ ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు... కేటాయించేదెప్పుడో..?

- పదేండ్లయినా ముందుకు సాగని ఇండ్లు
- నల్లగొండ జిల్లాలో మంజూరు 7829, నిర్మాణం 2859, ఇచ్చింది 1010
- సూర్యాపేటజిల్లాలో 5424 ఇండ్లు మంజూరు, 375 ఇండ్లు పంపిణీ
- సౌకర్యాలు కల్పించి పంపిణీ చేస్తాం: హౌసింగ్ పీడీ రాజ్ కుమార్
- నేటి నుంచి 5 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తినడానికి తిండి.. కట్టుకోవడానికి బట్ట.. ఉండడానికి ఇల్లు అనేది సామాజిక సూత్రం. ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు అనేది ఒక కల. ఆ కలను నెరవేర్చడానికి బడుగు బలహీన వర్గాల కోసం దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలను గుర్తించి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఆ కుటుంబాలకు కేటాయిస్తుంది. అదే క్రమంలో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థలం కేటాయించి ఇంటిని నిర్మాణం చేసి లబ్దిదారులకు అంద చేసే విధంగా ప్రత్యేక పథకం రూపొందించింది. ఈ క్రమంలో ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గంలో 3000 ఇండ్లను నిర్మాణం చేసి ఇచ్చే విధంగా పథకం రూపకల్పన చేశారు. ఈ పథకం అమల్లో మొదట్లో ఉమ్మడినల్లగొండ జిల్లా వ్యాప్తంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలకు ఆ బాధ్యత కేటా యించింది. మొదటి దఫాగా నియోజకవర్గానికి 1450 నిర్మాణం చేపట్టి విధంగా రూపకల్పన చేశారు.

ఉమ్మడి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు జరిగాయి ఇలా..

నల్లగొండ జిల్లాలో 8155 ఇండ్లకు ప్రతిపాదనలు పంపి 7829 మంజూరు ఇచ్చి 3514 ఇండ్ల నిర్మాణం ప్రారంభించి 2859 పూర్తిస్థాయిలో నిర్మించారు. బునాది స్థాయిలో108, ప్రారంభం కానివి 60, పిల్లర్ల స్థాయిలో 209, గోడలు లేవల్లో 121, ప్లాస్టరింగ్ 157 స్థాయిలో ఉన్నాయి. 749 ఇండ్లను పంపిణీ చేయడానికి గుర్తించారు. సూర్యాపేట జిల్లాలో4264 ఇండ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో 1900 ఇండ్లు మంజూరు చేసి 1492 ఇండ్లు పూర్తి 375 ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మిగిలిన 1117 ఇండ్లు పూర్తయినప్పటికీ పూర్తిస్థాయి సౌకర్యాలు లేకపోవడంతో లబ్దిదారులకు పంపిణీ కాలేదు.

> సొంతింటికల నెరవేరుతుందనుకున్న పేదలకు వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల కోసం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టారు. కొన్ని చోట్ల ఇండ్లు నిర్మించి లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీచేయలేదు. సౌకర్యాలు కల్పించలేదు. దీంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మరికొన్ని చోట్ల ఇండ్ల నిర్మాణం వివిధ స్థాయిలో ఆగిపోయాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇండ్లు పంపిణీ చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో లబ్దిదారులు నిరాశ చెందుతున్నారు.

పదేండ్లయినా ముందుకు సాగని ఇండ్లు

రాష్ట్రం ఏర్పడి కోటి ఆశలతో సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎదురుచూసిన ఆశావాహులకు ఆనాటి ప్రభుత్వం అరకొరగా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టింది. ఈ పథకం చేపట్టి పదేండ్లయినా పూర్తి కాలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నల్లగొండ జిల్లాలో 30 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో కేవలం 2122 మంది లబ్దిదారులను ఎంపిక చేసి కేవలం 1010 మాత్రమే కేటాయించారు. నల్గొండ నియోజకవర్గంలో 702 నిర్మించి 552 మందిని గుర్తించి 150 కేటాయించి ఒక్కరికి కూడా ఇంటిని పంపిణీ చేయలేదు. నకిరేకల్ నియోజకవర్గం లో 738 ఇండ్లను నిర్మించి,458 లబ్దిదారులను గుర్తించి 64 మందికి కేటాయించారు. దేవరకొండ నియోజకవర్గంలో 849 నిర్మాణం చేపట్టి 824 లబ్దిదారులను గుర్తించి పంపిణీ చేశారు. నాగార్జునసాగర్‌లో 1080 మంజూరు ఇచ్చి ఒక్క ఇంటిని కూడా నిర్మాణం చేయలేదు. మిర్యాలగూడలో 762 ఇండ్లకు మంజూరు ఇచ్చి 728 నిర్మాణం చేశారు. 682 మంది లబ్దిదారులను గుర్తించి 20 మందికి పంపిణీ చేశారు. మునుగోడులో 850 మంజూరు చేసి ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదు. తుంగతుర్తి నియోజకవర్గం లో 2005 ఇండ్లను మంజూరు చేసి 58 పూర్తి చేసి 58మంది లబ్దిదారులను గుర్తించారు. ఒక్కరికి కూడా ఇంటిని పంపిణీ చేయలేదు. మొత్తంగా నల్లగొండ జిల్లాలో 8155 ఇండ్లను మంజూరు చేసి 2859 పూర్తి చేసినప్పటికీ చిన్నచిన్న మరమ్మతులు విద్యుత్తు ,నీటి సౌకర్యం కల్పించకుండా కేవలం 1010 మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఔరవాని, బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో నిర్మించి వృథాగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం, సిగరెట్లు, పేకాటరాయుళ్లకు అండగా మారాయని పేర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో ఇండ్లను నిర్మించుకోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినట్లు పేర్కొంటున్నారు.

నేటి నుంచి 5 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

జిల్లావ్యాప్తంగా జనవరి 3,4,5 తేదీలలో నిర్మాణం అయినా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలన చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు 8155 మంజూరయ్యాయని వాటిలో కేవలం 1010 మాత్రమే ప్రజలకు స్వాధీనం చేశారని తెలిపారు. మిగిలిన ఇండ్లు ఏస్థితిలో ఉన్నాయో వాటిని పరిశీలించడానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కమిటీలు వివిధ గ్రామాలు పర్యటనలు చేస్తానని చెప్పారు. జనవరి3,4,5, తేదీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల చోట పరిశీలించి 6వ తేదీ ఆర్డీఓ, తహసీల్దార్ లకు వినతి పత్రాలు లబ్దిదారులతో ధర్నాలు చేస్తున్నట్టు ప్రకటించారు.

సౌకర్యాలు కల్పించి పంపిణీ చేస్తాం : హౌసింగ్ పీడీ రాజ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో పూర్తిస్థాయిలో మంచినీటి సౌకర్యం విద్యుత్తు, రహదారుల నిర్మాణం, చేపట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్దిదారులను గుర్తించి కేటాయిస్తాం.

ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ - నాంపల్లి



ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. టి ఎం -33 మాడ్యూల్ లో ఉన్న పార్టిషన్,సక్సేషన్ తదితర భూములకు సంబంధించిన అన్ని కేసులను వేగవంతం చేసి పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే వాటికి ఆర్ఐ, సర్వేయర్లు దరఖాస్తుదారునితో పాటు, క్షేత్రస్థాయికి వెళ్లి జియో కో-ఆర్డినేట్స్ తో సహా వివరాలను సమర్పించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఎంపీడీవోతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే నాణ్యతగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూమి సమస్యల పరిష్కారానికై తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన టిపి గౌరవరం రైతులు ఎల్లూరు నారాయణరెడ్డి, ఎల్లూరి వెంకటరెడ్డి లతో మాట్లాడి వారికి సంబంధించిన భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు .అంతేకాక కొన్ని దరఖాస్తుల పరిష్కారం పై ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి తక్షణ పరిష్కారం సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేవ సింగ్, ఎంపీడీవో స్వర్ణకుమారిపాల్గొన్నారు.

నేటి నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇల్లు వెంటనే పంపిణీ చేయాలి జిల్లావ్యాప్తంగా జనవరి 3,4,5 తేదీలలో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలన చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ జిల్లా లో డబుల్ బెడ్‌రూమ్స్ 8155 మంజూరయ్యాయని వాటిలో కేవలం 1010 మాత్రమే ప్రజలకు స్వాధీనం చేశారని పేర్కొన్నారు. మిగిలిన ఇండ్లు ఏ స్థితిలో ఉన్నాయో వాటిని పరిశీలించడానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కమిటీలు వివిధ గ్రామాలు పర్యటనలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నవి వాటిని పూర్తి కావడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమిటని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో సుమారు 20 మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రజల నుండి 30 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 8155 ఇండ్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం వెయ్యి పదిమందికి లబ్దిదారులకు ఇల్లు స్వాధీనం చేశారు. మిలిగిన ఇండ్ల దగ్గర రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి , కరెంట్ వంటి మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నవో పరిశీలించి, పూర్తి చేసి ఎంపిక చేసిన లబ్దిదారులకు వెంటనే స్వాధీన పరచాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తయి ఎంపిక చేయని ప్రాంతాలలో వెంటనే లాటరీ ద్వారా ఎంపిక చేసి లబ్దిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. జనవరి3,4,5, తేదీలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల చోట పరిశీలించి 6వ తేదీ ఆర్డీఓ, తహసీల్దార్ లకు వినతి పత్రాలు లబ్దిదారుల తో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిన వాటికి మౌలిక వసతుల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసి ప్రజలకు పంపిణీ చేసి ఆదుకోవాలని వారన్నారు లేనియెడల జనవరి 26 తర్వాత పూర్తయిన వాటికి పేదలకు స్వాధీనం చేయడానికి సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణ చేపడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు ఏర్పాటు చేసి లబ్దిదారులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు.

తైక్వాండో పోటీల్లో ఎన్ఆర్ డీజీ విద్యార్థినికి బంగారు పతకం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా డిసెంబర్ 30 నుంచి జనవరి 2 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో అండర్-14 విభాగంలో పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న మాయేరా కుల్సుమ్ విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించినట్లు పాఠశాల డీజీఎం, జోనల్ ఇన్‌చార్జి సురేష్ గురువారం తెలిపారు. బంగారు వతకం సాధించిన మాయేరా కుల్సుమ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-చండూరు

మండలంలోని బంగారి గడ్డ గ్రామంలో మంజిత్ కాటన్ మిల్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు నిలిపివేయడంతో పత్తి కొనుగోలు చేయాలని రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. సుమారు రెండు నెలల క్రితం ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది. గురువారం అధికారులు, యాజమాన్యం విరుద్ధ ప్రకటనలతో కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు అయోమయానికి గురయ్యారు. కొన్ని నెలలుగా పత్తి కొనుగోలు చేస్తున్న అధికారులు నూతన సంవత్సరం సందర్భంగా జనవరి ఒకటిన ప్రభుత్వ సెలవు ప్రకటించటంతో పత్తి కొనుగోలు నిలిపి వేస్తున్నట్లు, తిరిగి రెండో తేదీన కొనుగోలు చేయనునట్లు మార్కెట్ అధికారులు మిల్లు వద్ద నోటీసు పెట్టారు. దీంతో రెండో తేదీన రైతులు భారీ సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పత్తి తీసుకు వచ్చారు. కానీ మిల్ లో డిసెంబర్ 31 న అగ్ని ప్రమాదం జరగగా మరమ్మతులు చేసే సమయంలో ఆపరేటర్ కు గాయాలు కావటంతో పత్తి కొనుగోళ్లు నిలిపివేసినట్లు మిల్ యాజమాన్యం ప్రకటించడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు చేయాలని రైతులు యాజమాన్యాన్ని కోరగా వారు ససేమిరా అనడంతో రైతులు రాస్తారోకో నిర్వహించారు. అధికారులు స్పందించి పత్తి కొనుగోళ్లు చేపట్టేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వీధి నాటకాల మూల స్తంభం సఫ్దర్ హాష్మీ

- ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



తన జీవితాన్ని వీధి నాటక ప్రక్రియకు అంకితం చేసిన గొప్ప కళాకారుడు సఫ్దర్ హాష్మీ అని, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అన్నారు గురువారం దొడ్డి కొమరయ్య భవనంలో సఫ్దర్ హాష్మీ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, ఢిల్లీ నడివీధిలో కార్మికులను ఎలా దోపిడీ చేస్తారో వివరించే అల్లా బోల్ వీధి నాటకాన్ని ప్రదర్శిస్తున్న సందర్భంలో కంపెనీ యజమానుల కాంగ్రెస్ గుండాల దాడిలో మరణించారన్నారు. ఆయన మరణంతో వీధి నాటకాలు అంతరించిపోతాయని భ్రమించిన వారికి కనువిప్పు కలిగేలా అతని భార్య మలయ శ్రీహాష్మి రెండవ రోజే అదే స్థలంలో వీధి నాటకం ప్రదర్శించి కళలకు జీవం పోశారని కొనియాడారు. 1954 ఏప్రిల్ 12న జన్మించిన, ఆయన విద్యాభ్యాసం ఢిల్లీలోనే కొనసాగిందని, ఎమర్జెన్సీ కాలంలో ఢిల్లీ, కాశ్మీర్, విశ్వవిద్యాలయాల్లో ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేశారు. 1973లో జననాట్యమంచ్ (జనం) సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి ఇందిరాగాంధీ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసేదాన్ని వ్యతిరేకిస్తూ, కుర్చీ, కుర్చీ, కుర్చీ ,అనే నాటకం రాసి ప్రదర్శించారు. కళ కళ కోసం కాదు, కళ ప్రజల కోసం, అనే నినాదంతో వందలాది వీధి నాటకాలు ఢిల్లీ కార్మిక వాడల్లో ప్రదర్శనలు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పామనగుండ్ల అచ్చాలు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎంవిఎస్ ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, జేరిపోతుల ధనుంజయ్ గౌడ్, కిరణ్ రావణ్ పాల్గొన్నారు.

ఏబి బర్ధన్ ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబి వర్ధన్ ఆశయాలకు ముందుకు తీసుకుపోవాలని ఆ సానీకట జిల్లా కార్యదర్శి అన్నారు గురువారం రోజున ఏబి. బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కార్మిక వర్గం రైతాంగం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి దేశవ్యాప్తంగా పీడిత ప్రజల పక్షంగా నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించిన యోధుడన్నారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్ శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు బి.వెంకటేష్, వెంకన్న ,లెనిన్ అంకులయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: సీపీఐ కేంద్ర నాయకులు బర్ధన్ సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం పార్టీ కార్యాలయం వద్ద, ఏపీ బర్ధన్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెడ్డు అంజనేయులు, పి శీను, కుమార్, జాంగిర్‌బి, సర్వర్, భవాని, లక్ష్మి, తత్తర్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట నర్సన్న బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌను

సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నేత, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా నర్సింహారెడ్డి 36వ వర్ధంతి సభను జనవరి 5న టంగుటూరులో నిర్వహిస్తున్నామని, ఈ సభను ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పార్టీ డివిజన్ కార్యదర్శులు బేజాడి కుమార్, ఇక్కిరి సహదేవ్‌లు కోరారు. వర్ధంతి సభ పోస్టర్లను గురువారం ఆలేరులోని పార్టీ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్, సహదేవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, కార్యదర్శి కళ్లెపు అడివయ్య, చిరబోయిన కొమురయ్య, పి.డి.ఎస్.యూ. నాయకులు రాచకొండ ఉదయ్, పి.వై.ఎల్. డివిజన్ అధ్యక్షులు పాకాల నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల తాపీ భవన కార్మిక సంఘం ఎన్నిక

నవతెలంగాణ-దామరచర్ల

మండలకేంద్రంలో గురువారం సీఐటీయూ అనుబంధ సంఘమైన చైతన్య తాపీ భవన కార్మిక సంఘం నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేరంగుల దుర్గయ్య , ఉపాధ్యక్షులుగా ఉప్పు రాంబాబు , కార్యదర్శిగా యాసం నరసింహారావు, సహాయ కార్యదర్శిగా కొమ్ము రాజేష్ , కోశాధికారిగా బైరం రోశయ్య ,మరో 10 మంది కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పల్ల సుదర్శన్ మాజీ కార్యదర్శి బైరం సైదులు , సీఐటీయూమండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల కోసం 100 బెడ్ షీట్స్

- కలెక్టర్ ఇలా త్రిపాఠి కు రైస్ మిల్లర్స్ అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



నూతన సంవత్సరం 2025 వేడుకల సందర్భంగా గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరిలు మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు చలికాలం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తమ వంతు చేయూత అందించేందుకుగాను మిల్లర్స్ అసోసియేషన్ నుంచి 100 బెడ్ షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, తహసిల్దార్ హరిబాబులకు బొకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సబ్ ట్రెజరీ అధికారి ప్రసన్నకుమార్



నవతెలంగాణ-చింతపల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ,డైరీని నాంపల్లి సబ్ ట్రెజరీ అధికారి ఐ డి ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స ౹)౹ వ ా తో ముందుకు వెళు తూ విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం టీఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మి, ఆ సంఘం జిల్లా కార్యదర్శిలు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు ,ఉపాధ్యక్షులు బి వెంకటేశం, ఎం స్వర్ణ కుమారి, కోశాధికారి ఇ.స్వామి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ మోహన్, సీనియర్ కార్యకర్తలు జి దేవకుమార్ ,జి శ్రీరాములు, వై .శ్రీరాములు, డి నరసింహ, హనుమంతు, కిషన్ లాల్, సులేమాన్, ఏడుకొండలు కృష్ణ ఉషా రాణి, శ్రీలత సంధ్యారాణి ,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి..జిల్లా సైన్స్, మ్యాథమెటిక్స్ ఎన్విరాన్మెంట్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3,4 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బిసి వద్ద ఉన్న డాన్‌బొస్కో హై స్కూల్‌లో జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ , జిల్లా సైన్స్, మ్యాథమెటిక్స్ , ఎన్విరాన్మెంట్ ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 3వ తేదీన ఉదయం 11 ,12 గంటల మధ్య జిల్లా స్థాయి ఇన్స్ ఫైర్ ప్రదర్శనను ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అధికారులు, తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

మహిళలు స్వశక్తితో ఎదగాలి

- డీఎస్పీ రవి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ ఉద్యోగాల కోసం మహిళలు ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని డిఎస్పీ జి, రవి అన్నారు. గురువారం స్థానిక వసుంధర షాపింగ్ మాల్ సమీపంలో నిర్వాహకులు కె, శ్వేత రవి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధరణి ఫ్యాషన్స్ బోటి క్విస్ ఫ్యాషన్ హబ్‌లో మగ్గం వర్క్ బ్లౌజులు లేటెస్ట్ డిజైన్ లతో మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్స్ అందుబాటులో ఉన్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్యాషన్ హబ్ ను ఏర్పాటు చేయడం అభినంద నీయమని చెప్పారు. స్వయ కృషి తో ఉపాధి పొందేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్, ఐ భారతి, నారాయణరాజు,పాలడుగు రవి, పాలడుగు గిరి, ఝాన్సీ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధి పనులు షురూ

- హామీ మేరకు రూ. 85 లక్షలు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పాలకీడు

జాన్‌పహాడ్ దర్గా గత ఉర్సు ఉత్సవాల సందర్భంగా మౌలిక వసతుల కల్పనకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తన నియోజకవర్గ నిధుల నుండి రూ.85 లక్షలు కేటాయించారని, గురువారం దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు మండల నాయకత్వం తెలిపింది. ఈ నెల చివరి వారంలో పవిత్ర దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. భక్తుల సౌకర్యార్థం రూ.10 లక్షలతో డైనింగ్ హాల్, రూ.5 లక్షలతో సౌచాలయాలు, మంచినీటి సౌకర్యార్థం రూ.3 లక్షలు, దర్గా పరిసరాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులను మంత్రి హామీ మేరకు త్వరగా పూర్తి చేస్తామని, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్‌నాయక్, మాజీ జడ్పీటీసీ మోతిలాల్ నాయకులు పాత్రికేయులకు తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పెద్ద ఆస్పత్రుల్లోనూ.. అందని వైద్య సేవలు

- ప్రయివేటు ఆస్పత్రులకు వెళుతున్న సామాన్యులు
- పేదల జేబులు గుల్లవుతున్నా.. పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జిల్లాలో సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ, ఆలేరు, తుంగతుర్తి, తదితర ప్రాంతాలలో పేరుకే పెద్ద ఆస్పత్రులు ఉన్నప్పటికీ రోగులకు సరైన వైద్య సేవలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో ప్రయివేటు ఆస్పత్రులకు రోగులు తరలి వెళు తున్నారు. పేరుకేమో పెద్ద ఆసుపత్రులు అన్ని రకాల జబ్బులకు రోగులకు వైద్య సేవలు అందని దుస్థితి నెలకొంది. హుజూర్‌నగర్ ఆసుపత్రి పేరుకు 100పడకల ఏరియా ఆసుపత్రి అయినప్పటికీ అన్ని పరీక్షలు నిర్వహించే యంత్రాలు లేవు. ఉన్న యంత్రాలకు సరిపడా సిబ్బంది లేదు. దీంతో నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల ప్రజలు కోదాడ ఖమ్మం వంటి ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లక తప్పనిసరి పరిస్థితి అయింది. నాయకుల హామీలు నీటి మూటలుగానే మిగిలాయి. ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు చూసే ప్రత్యేక డాక్టర్లు లేకపోవడం ఒక సమస్యగా మారింది. దీంతో జనరల్ డాక్టర్లే అన్ని రకాల రోగులను చూడాల్సిన పరిస్థితి దాపురించింది. వార్డులలో సరైన సౌకర్యాలు లేవు. జిల్లా పరిధిలో లక్షల రూపాయలు వెచ్చించి ఆధునిక సాకేతిక యంత్ర పరికరాలు సమకూర్చారు. దీంతో పెద్ద ఆసుపత్రులకు వెళితే ఇక ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని పేద వర్గాలు ఆశించాయి. కానీ అది మొన్న ముచ్చట మాదిరిగానే తయారయింది. నిర్వహణ లోపాలు వైద్య సాంకేతిక నిపుణుల పోస్టుల ఖాళీలు భర్తీ కాకపోవడంతో విలువైన పరికరాలు మూలన పడ్డాయి కొద్దిపాటి ఖర్చులతో మరమ్మతులు చేయించే అవకాశం ఉన్నా.. అధికారులు చోద్యం చూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి జిజి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి కోదాడలో ఏరియా ఆసుపత్రులుగా ప్రభుత్వం గుర్తించినా.. నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో భవన నిర్మాణాలు పూర్తి కాలేదు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనూ పరిస్థితి ఇంచుమించుగా ఈ విధంగానే ఉంది. హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలోని స్కానింగ్ యంత్రం మూడు నెలలుగా పని చేయటం లేదు. గర్భిణులకు శస్త్ర చికిత్సలు అవసరమైనప్పుడు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో గర్భిణీలను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లాలని సూచిస్తున్నారు. సూర్యాపేట జిజిహెచ్‌లో రెండు ఎక్రే యంత్రాలు కొద్ది రోజులుగా పనిచేయడం లేదు. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి కావడంతో నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. క్షతగాత్రులకు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. యంత్రం రిపేర్‌లో ఉండడంతో ఆసుపత్రి వెనక భాగంలో ఉన్న టీ హబ్ ఎక్రే యంత్రం వద్దకు వెళ్ళటానికి ప్రయాసపడి వెళ్లాల్సి వస్తుంది. సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం రోగుల పాలిట శాపంగా మారింది. ఆసుపత్రులపై రోగులు నమ్మకం కోల్పోతున్నారు. సూర్యాపేట జిజిహెచ్‌లో మామో గ్రాఫ్ యంత్రం రేడియాలజిస్ట్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ యంత్రం మహిళలకు రొమ్ము క్యాన్సర్ సంకేతాలను గుర్తిస్తుంది పరీక్షల అవసరమైతే ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సివస్తది కోదాడ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ పరీక్షలు చూసే వైద్యుడు రెండేళ్ల క్రితం వైద్యుడు బదిలీ కావడంతో అప్పటినుంచి పని చేయడం లేదు. గర్భిణీలు గత్యంతరం లేక ప్రయివేట్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుంది. స్కానింగ్‌కు వెయ్యి నుండి 1500 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ఆలేరులో ఔట్సోర్సింగ్ ఉద్యోగి రేడియోగ్రాఫర్ సంవత్సర కాలం నుండి విధులకు రాకపోవడంతో యంత్రం మూలనబడింది. ఈ విధంగా జిల్లా వ్యాప్తగా ఉన్న ఆసుపత్రులకు నిత్యం వేలాది మంది రోగులు వస్తున్నప్పటికీ వారికి అన్ని రకాలైన వైద్య సేవలు అందించడంలో వైద్యశాఖ విఫలమవుతోంది. పేరుకేమో పెద్ద ఆసుపత్రులు మామూలు వైద్యం కూడా అందని దుస్థితి నెలకొంది ఇప్పటికైనా ప్రభుత్వం సాంకేతిక టెక్నికల్ అసిస్టెంట్లను వివిధ యంత్రాలకు సంబంధించిన ఉద్యోగులను నియమించి ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని వైద్య సేవలు అందాల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి





నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అధికారులు వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్‌కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ అభివృద్ధిని వేగవంతంగా జరిగేందుకు అధికారులు తోడ్పడాలని, ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డి ఎఫ్ ఒ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వీవి అప్పారావు, సి పి ఓ ఎల్ కిషన్,డి ఎం హెచ్‌ఓ కోటచలం, ఆర్డీవో వేణుమాధవ్, హుజూర్నగర్ శ్రీనివాసు ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పి ఆర్ ఈఈ వెంకటయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి బి లత, టీఎన్జీవో అధ్యక్షులు జానీ మియా, సెక్రెటరీ దున్న శ్యామ్, ప్రజాప్రతినిధులు, మేళ్లచెరువు శివాలయం కమిటీ సభ్యులు, కలెక్టరేట్లోని అన్ని కార్యాలయాల సిబ్బంది కలిసి కలెక్టర్ కు శు భాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతికి ఆర్టీసీ నుంచి ప్రత్యేక బస్సులు

- ఆర్‌ఎం జానిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 400ల ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీసీ ఆర్‌ఎం జానిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో చేపట్టిన ఫ్లోరింగ్‌తోపాటు మహాలక్ష్మి టాయ్లెట్స్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సంక్రాంతి పండుగకు సూర్యాపేట నుంచి హైద్రాబాద్, నల్లగొండ, మిర్యాలగూడెం పట్టణాలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో అన్ని ఆర్టీసీ డిపోల్లో రోడ్డు బద్రత వారోత్సవాలు నిర్వహిస్తూ ఆర్టీసి సిబ్బందికి అవగాహన కల్పి స్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని గ్రామాలకు ఆర్టీసి బస్సు వెళ్ళేలా డ్రైవర్ల ఫిట్మెంట్ అనంతరం విడుతల వారీగా గ్రామాలకు నూతన సర్వీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని భద్రతతో కూడిన సురక్షిత ప్రయాణం చేసి తమ స్వగ్రామాలకు చేరుకో వాల్సిందిగా కోరారు. ఆయన వెంట డిపో మేనేజర్ సురేందర్, సీఐ సైదులు, ఎఈ కిరణ్, ఎల్పీ ప్రభాకర్, ఆర్.వి.సింగ్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు యూసుఫ్ ఉన్నారు.

కలెక్టర్‌కు తహసీల్దారు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మునగాల

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయంలో కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరపరాజు రామరావు, జిల్లా రెవె న్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయాలి

- ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఓడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రయివేటు హాస్పిటల్స్‌లలో సర్వే నిర్వహించి గురువారం సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోట చలంకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రయివేట్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ,పివైఎల్ నాయకులు జాన్ సుందర్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్ రమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బస్సులు -ప్రజలు-ఆర్టీసీలపై ప్రభావం

- 6న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి
- ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తు లసుధాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఈనెల 6 మధ్యాహ్నం 2 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ బస్సులు-ప్రజలు-ఆర్టీసీలపై ప్రభావం అనే అంశంపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డిపోలో సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రం పర్యావరణ పరిరక్షణ పేరుతో దేశంలో విద్యుత్ బస్సులను తీసుకొస్తుందని జాతీయ, అంతర్జాతీయ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా విధాన రూపకల్పన చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధానంలో కేంద్రం సవరణలు చేయాలని, ఆర్టీసీలే విద్యుత్ బస్సులు కొని నిర్వహించేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫేమ్-1లో బస్సుకు కోటి, ఫేమ్-2లో రూ.50 లక్షల సబ్సిడీలను నేరుగా విద్యుత్ బస్సుల సంస్థలకు ఇవ్వడం చాలా అన్యాయం అన్నారు.7 దశాబ్దాలుగా దేశ ప్రజల రవాణా అవసరాలను తీరుస్తున్న ఆర్టీసీలను పర్యావరణ పరిరక్షణ పేరుతో బడా కార్పొరేట్ సంస్థలకు ఆర్టీసీలను కట్టబెట్టడమంటే ఆర్టీసీ లను నిర్వీర్యం చేయడమే అన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్ట సవరణబిల్లు-2019ని తీసుకొచ్చి ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాకు ఊతం ఇచ్చింద న్నారు. విద్యుత్ బస్సుల విధాన రూపకల్పన వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రమాదంలో పడా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3000 ఎలెక్ట్రికల్ బస్సులను దశల వారీగా తీసుకొస్తామని చెబుతుందని ఈ నిర్ణయంతో ఆర్టీసీ ప్రైవేట్ కార్పొరేట్ చేతుల్లోకి వెళు తుందని ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడట డమే కాకుండా ఉపాధి పొందడం కష్టమవుతుందన్నారు. ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయకుండా కార్మికులపై విప రీతమైన పనిభారం మోపుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య రీజియన్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్ర సైదులు, శంకర్, రమణ, మల్లయ్య, వెంకన్న, ముస్తఫా,ఉపేందర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

సీఎంని కలిసిన రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం జూబీ హిల్స్‌లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ని కలిసి బొకే, శాలవాలతో సన్మానించారు.

ఎస్‌ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మఠంపల్లి

ఎస్ఎఫ్ఐలో చేరండి సంపూర్ణ విద్యార్థులుగా మారండని సంఘం డివిజన్ నాయకులు ఎం రాజు అన్నారు. గురువారం కేజీబీవీ పాఠశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంఘం ఏర్పడి నేటికీ 55 ఏండ్లు పూర్తి చేసుకుని అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఏకైక సంఘం అన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రదీప్, అశోక్, అంకిత, సునీత, అరవింద, శోభ, ప్రణీత, వీణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే టీఎస్‌యూటీఎఫ్ లక్ష్యం

నవతెలంగాణ-మోతే



ఉపాధ్యాయుల సంక్షేమమే టీఎస్ యూటీఎఫ్ లక్ష్యమని ఆ సంఘము జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి డిలాలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిళ్లగూడెం జిల్లా పరిషత్ పాఠశాలో టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ని ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి నిర్మల చేతుల మీదుగా ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శులు ఏ సీనయ్య, డి నరేందర్, జి వెంకట నరసింహారావు, పి నళిని, ఎం యాదయ్య, బీచాంష్ల, టి సంధ్య, కవిత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని సాయి కట్ట భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ 2025 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా కార్యదర్శి కే జ్యోతి, పట్టణ అధ్యక్షులు పాండురంగ చారి ప్రధాన కార్యదర్శి సైదిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

.నూతనకల్: నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేది టీఎస్‌యూటీఎఫ్ అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ సోంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఎంఈఓ రాములు నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనునిత్యం విద్యారంగ సమస్యలపై పోరాడే టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థికి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీను, జిల్లాకమిటీ సభ్యులు ఎరగాని యాకయ్య, ఉపాధ్యాయులు ముప్పాని కృష్ణారెడ్డి, పంజాల రాములు, పులుసు శ్రీను మాధవి రాణి, ముంతాజ్ భాను, మంగమ్మ ఎల్లమ్మ, రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని సివిల్ సప్లై గోడౌన్‌లో తమ కూలిరేట్లు పెంచాలని గత మూడు రోజులుగా అమాలీలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు ఒకసారి కూలిల రేట్లు పెంచుతాదని గతంలో బస్తా ఒక్కంటికి 26 రూపాయలు కూలి ఇచ్చే వారని 2024 అక్టోబర్‌లో కుదిరిన నూతన ఒప్పందం మేరకు బస్తా ఒక్కంటికి 29 రూపాయల కూలి ఇవ్వాలన్నారు. వెంటనే ప్రభుత్వం అమలు చేసి కూలీల అలవెన్స్ బట్టలు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో బానోతు సైదులు, పండుగ వెంకన్న, పి గోపి, ఏ బాలాజీ, బిక్షం, చక్రాల వెంకన్న, వీరేశం, మొలకలపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన తహసీల్దార్ కార్యాలయం

- కార్యాలయంలోకి వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణం పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో కార్యాలయ స్లాబ్, పిల్లర్లకు వున్నపెచ్చులు ఊడి పడుతున్నాయి. కార్యాలయానికి రావాలంటేనే పట్టణ ప్రజలు భయపడుతున్నారు. గోడలు కూడా పూర్తిగా పగుళ్ళు వచ్చాయి. ప్రతిరోజు అనేకమంది మండల, పట్టణ ప్రజలు కార్యాలయానికి రిజిస్ట్రేషన్‌ల కోసం, సర్టిఫికెట్ల కోసం, భూసమస్యల పరిష్కారం కోసం వస్తుంటారు. అధికారుల కోసం వరండాలో వేచి చూస్తుంటారు. ఆ క్షణంలో పెచ్చులూడి పడితే పెద్ద ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మరమ్మతులు చేయడంలో విఫలమవుతున్నారు. ప్రభుత్వ భవనాలు ఎంత నాణ్యతతో కడుతున్నారో అర్థమవుతుంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలతో అయినా ప్రభుత్వ భవనాలు, రోడ్లు డ్రెయినేజీలు కట్టేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఏబి బర్ధన్ జీవితం భావితరాలకు ఆదర్శమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్ధన్ సెప్టెంబరు 25 ,1924 బెంగాల్లోని బరి సాల్ గ్రామంలో జన్మించారు. ఆయన 15వ యేట నుండి కమ్యూనిస్టు భావాలు కలిగి ఉండి కార్మిక నేతగా ఏఐటియుసి అధ్యక్షునిగా పలు ఉద్యమాలు చేశారని ఆ సమయంలోనే 20 సార్లు అరెస్ట్ అయ్యారని నాలుగేళ్ల పైగా జైలు జీవితం గడిపిన గొప్ప నేత అన్నారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందాడని దేశ రాజకీయాలకు ప్రవేశించి సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారన్నారు. 2012లో పదవి నుండి వైదొలిగారు ఆ తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, ఎల్లవుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, పెన్న కృష్ణ, రెడీమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

- 2025 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు
- జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రోడ్లపై జరిగే ప్రమాదాల భద్రతపై వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రజలు అవగాహన పెంచుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తి పక్కన ఉన్న వ్యక్తి సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని అన్నారు.వేగ పరిమితులను ఉన్న ప్రాంతాలలో రోడ్ల పై నిబంధనలు ఎల్లప్పుడూ పాటించాలని కారును నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలిపి ఉంచాలని తెలిపారు.కారు లైట్ ను ఎక్కువ కాంతివంతంగా రాకుండా ఉంచుకోవాలన్నారు. యూటర్న్ తీసుకు నేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి ఎల్లప్పుడూ సిగ్నల్ ఇస్తూ, నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు ఎస్ జయప్రకాష్, ఏ ఆదిత్య, కే శ్రీనివాసులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి రైతు భరోసా అందేనా ?



నవతెలంగాణ-మునగాల

సంక్రాంతికి ప్రభుత్వం నుంచి రైతు భరోసా అందేనా లేదా అనే అనుమానాలు రైతులను వెంటాడుతున్నాయి. నేటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మాత్రం రేపు మాపంటూ కాలం నెట్టుకొస్తోంది. అయితే ఇటీవల కాలంలో అసెంబ్లీలో స్వయాన సీఎం రైతు భరోసాను సంక్రాంతికి అందిస్తామని ప్రకటించారు. దీంతో రైంతాగం రైతు భరోసాపై మరింత ఆశలు పెట్టుకున్నారు. అయితే రైతు భరోసాపై వివిధ రకాలుగా వచ్చే ప్రకటనలతో రైతుల్లో కలవరం మొదలైంది. గతంలో మాదిరి అందరికి కాకుండా కొంతమందికేనని వార్తలు వినిపిస్తున్నాయి. ఏడు ఎకరాల వరకేనని. లేదు లేదు పది ఎకరాలని మరికొంత తెలపటంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఇంకా ఐటి చెల్లించేవారు. ఉద్యోగులు ప్రజా ప్రతినిధులకు రైతు భరోసా ఇచ్చేది లేదనే ప్రకటనలు రైతులను కలవర పెడుతున్నాయి. ఇదిలా వుండగా రైతు భరోసా కోసం ప్రతి రైతు నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచనలో వుండటంతో రైతులు అయోమయాని గురౌతున్నారు. రైతులు ఈ యాసంగిలో వరి సేద్యం పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. ఏటేటా పంటలపై వేలకు వేలు పెట్టుబడులు పెరిగి పోతున్నాయి. విత్తనాలు మొదలు పంటలు కోతలకు వచ్చే వరకు ఎకరానికి సుమారు 30 నుంచి 35 వేల వరకు పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయి. వరి పంటకు పెట్టుబడి వివరాలను పరిశీలిస్తే ఎకరానికి విత్తనాలకు వెయ్యి నుంచి 1150, ట్రాక్టర్ కిరాయి 6వేలు, బురద గొర్రుకు వెయ్యి, డీఏపీకి 2025 నుండి 2700, న్యూట్రిన్‌కి వెయ్యి. నాటు కూలీలకు 4వేలు, నారు పంచినందుకు వెయ్యి, యూరియా 536 నుంచి 6వందలు, కలుపు మందుకు 2వేల నుండి 2500వరకు, సస్యరక్షణ చర్యల కోసం 2నుంచి 4దఫాలకు ఆరు నుండి 8 వేలు, నూర్పిడి యంత్రం 2 వేల నుంచి 3వేలు, ధాన్యం తోలకం ట్రాక్టర్ కిరాయిలు 5వందలు ఇంకా చిల్లర మల్లర ఖర్చులు రైతుకు తడిసి మోపెడవుతున్నాయి. సమయానికి పెట్టుబడులకు డబ్బులేక పోవటంతో వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేస్తున్నారు. సకాలంలో రైతు భరోసా అందితే రైతుకు కాసింత ఊరట కలిగే అవకాశం వుంది.

వెంటనే రైతు భరోసా అందించాలి: దేవరం వెంకటరెడ్డి (రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)



రైతాంగానికి ప్రభుత్వం వెంటనే రైతు భరోసా అందించే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి తెలిపారు. మార్గ దర్శకాల పేరుతో కాలయాపన చేయటం సరైంది కాదన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా అందించాలని సూచించారు. వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి మదర్సా స్వర్ణోత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని దుర్గాపురంలో గత 50 ఏండ్లుగా విరాజిలుతున్న మదీనా తుల్ ఉలుమ్ మదర్సా స్వర్ణోత్సవాలను జనవరి 4, 5 తేదీల్లో జయప్రదం చేయాలని విద్యాసంస్థ వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రీ రషాది, మౌలానా అహ్మద్ నద్వీలు పిలుపునిచ్చారు. గురువారం మదర్సాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు ఆధ్యాత్మిక విద్యతోపాటు సాధారణ విద్యను కూడా ఎటువంటి ప్రభుత్వ సహాయం లేకుండా గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని నాటినుండి నేటి వరకు వందలాది మంది పేద విద్యార్థులు ఆధ్యాత్మిక గురువులుగా ఉర్దూ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలుగా ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. ఉచిత విద్యత పాటు ఉచిత వసతి సదుపాయాలను కల్పించామన్నారు స్వర్ణోత్సవాల సందర్భంగా 50 ఏళ్లుగా పాఠశాల నుండి హాఫీస్ కోర్సులు పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనము సన్మాన కార్యక్రమం జనవరి 5వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక గురువులు ముస్లిం సహోదరులు ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ మౌలానా అహ్మద్ నద్వి, మౌలానా హమీద్, షేక్ నిజాం, అబ్దుల్ ఖాదిర్, ఊబేద్ రహమాన్, రఫిక్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీ కుంభ ప్రభాకర్, మండల అధ్యక్షులు కే శీనయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ విజిత కోశాధికారి శేఖర్, వి కృష్ణయ్య, నరసయ్య, సబియా సుల్తాన్, ఎండీ రేనావేగం, రాములు శ్రీనివాస్,కే రవీందర్, సిహెచ్ దాసయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | జనవరి 03, 2025 | www.navatelangana.com

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల పరిధిలోని మర్యాల గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలైకు బయలు దేరారు. 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక అంజన్న స్వామి దేవాలయంలో గురు స్వామి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రాగుల భాస్కర్, చీర గణేష్, చంద్రశేఖర్, శ్రీధర్, రాజు, రవితేజ, రాజు, మల్లికార్జున్, భరత్, శివ, సాయి తేజ, బన్నీ, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం శివరాం భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, బాలగోని నరసింహ, ఎండి అమేర్, జిల్లా నాయకులు ఎస్ కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు ఆవుల శ్రీధర్, బొడ్డు అల్లయ్య, నోముల లింగస్వామి, కొండగడప చింటూ తదితరులు ఉన్నారు.

ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-తుర్కపల్లి

భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమాను రూ.6.30 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల వద్దకు వెళ్లి పని ప్రదేశాల్లో సీఐటీయూ సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.1,005 కోట్ల నిధులు దారి మళ్లించారని ప్రస్తుతం సంక్షేమ బోర్డు ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న ప్రమాద బీమాను ఆరు నుండి 10 లక్షలు, సహజ మరణానికి లక్ష ముప్పైవేల నుండి ఐదు లక్షలకు, పిల్ల పెళ్లిళ్లకు, ప్రసూతికి ఇస్తున్న సహకారం ముప్పై వేలనుండి లక్ష రూపాయలకు పెంచాలని, గత ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో సభ్యత్వం కోసం



దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కార్డ్ ఇవ్వాలని మధ్యదళారీలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదులో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు పోతరాజు జహంగీర్, మండల కన్వీనర్ తూటి వెంకటేష్, నాయకులు కోట ప్రభాకర్, నాగరాజు, మల్లేష్, లలిత సంతు బాయ్ తదితరు పాల్గొన్నారు.

విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, రెగ్యూలర్‌గా పాఠశాలకు హాజరుగాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడీయరాజు డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రభుత్వ విద్యా రంగాన్ని నిరుకారించే పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇంటికాడ ఉండి నెలకు రెగ్యూలర్గా జీతాలు తీసుకుంటూ విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి మన యాదాద్రి భువనగిరి జిల్లాలో చూస్తూ ఉన్నామన్నారు. ఏదైతే నిన్న 16 మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ స్వాగతిస్తూ.. డీఈఓకు అభినందలు తెలియజేస్తూన్నామన్నారు. జిల్లాలో అనేక పాఠశాలలో ఇలాంటి ఘటనలే ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ యాత్ర చేసినప్పుడు అనేక



పాఠశాలలో విద్యార్థులు ఉన్నాగాని ఉపాధ్యాయులు రాని పరిస్థితి ఉన్నదన్నారు. రెగ్యులర్గా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో పాఠశాలలో నెలకు తరబడి పాఠశాలకు హాజరు కాకుండా ఉన్నటువంటి పాఠశాల పై చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థిలకు చదువుకు ఆటంకం కలగకుండా విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, బుగ్గ ఉదయ్, మైసూల నరేందర్, పుట్టల ఉదయ్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలుసినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విష్కరించారు. ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర క్యాలెండర్ ఏర్పాటు చేశారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామంలో పీఎం కిసాన్ యోజన నిధులను రూ.6వేల నుంచి రూ.10 వేలకు పెంచినందుకు గాను బీజేపీ మండలపార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం కిసాన్ యోజన కింద ప్రతి సంవత్సరం రూ.6వేల నుండి రూ.10వేలకు, డీఏపి సబ్సిడీ పోను రూ.1,350 చేసినందుకుగాను పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సాదినేని ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మాణిక్యం రెడ్డి, రాములు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బురుగు మణికంఠ, సీనియర్ నాయకులు క్యాషనీ శ్రీనివాస్, వెడ్డేబోయిన వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి నాగరాజ్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం రోడ్ల భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూది వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) బొంతసుధాకర్, శ్రీను తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



మండల కేంద్రంలో ఉంటున్న గట్టు అశోక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై కాలును కోల్పోగా.. గ్రామానికి చెందిన యాస గోవర్ధన్‌రెడ్డి వాట్సప్ గ్రూపులో అశోక్‌కు జరిగిన ప్రమాద విషయం, అతనికి ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తి చేయగా.. గ్రామ ప్రజలు స్పందించి రూ.68 వేలను గురువారం అశోక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి గ్రామ పెద్దలు కోరే బిక్షపతి, గర్దాస్ లింగయ్య, నాతి రాజు, కోరే మల్లేశం, గట్టు శంకర్, పైళ్ళ దామోదర్ రెడ్డి, కోరే కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయన కుమార్తె కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి పూల మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, భీమా నాయక్, తుమ్మల యుగంధర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, కొండూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ యార్డుగా ఆలేరు వాగు

నవ తెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పెద్దవాగును డంపింగ్ యార్డుగా మారుస్తూ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణం వాగులో మున్సిపాలిటీ కార్మికులు పట్టణ వ్యాప్తంగా సేకరిస్తున్న చెత్తను వాగులో వేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆలేరు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్నప్పటికీ, చెత్త డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసుకోవడంలో ఆలేరు చైర్మెన్ వి శంకరయ్య అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చెందారని ఆరోపించారు. చెత్తను వాగులో పోయడం ద్వారా వర్షాకాలం వాగు ప్రవహించినప్పుడు కలుషితమైనటువంటి నీరు భూగర్భంలోకి చేరుతుందని దీనివల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సినటువంటి మున్సిపల్ అధికారులు వాగులో ఊరంతా సంబంధించిన చెత్త చిదారాన్ని వేసి భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నటువంటి పరిస్థితులని, ఇప్పటికైనా జిల్లా అధికారులు పరిశీల చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు, భువనగిరి గణేష్ ,ఎండి మతిన్, మాదాని నవీన్, కిష్టయ్య ఎండి అమీర్ పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో ఆర్థిక స్వావలంబన



- జర్మనీ దేశ కోఆపరేటివ్ నిర్వాహకులు గ్లాసర్
- ఇంద్రపాలనగరంలో మినీ పప్పు మిల్లు ప్రారంభం

నవతెలంగాణ-రామన్నపేట

కోపరేటివ్ సొసైటీ ద్వారా ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరులా సహకరించుకుంటే ఆర్థిక స్వలాంభన జరుగుతుందని జర్మనీ దేశ కో-ఆపరేటివ్ నిర్వాహకులు గ్లాసర్ సూచించారు. గురువారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో మథర్ థెరిసా గ్రామీణాభివృద్ధి సంస్థ జర్మనీ బృందం ఆర్థిక సహకారంతో రూ.5 లక్షలతో మినీ పప్పు మిల్లును జర్మనీ బృందం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సహకార సంఘాల ఏర్పడి విత్తనాలు, ఎరువులు పండించిన ధాన్యాన్ని తామే కొనుగోలు చేసి వికరించుకోవడం ద్వారా అనేక లాభాలు పొందవచ్చు అన్నారు. ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. నార్కట్‌పల్లి మథర్ తెరిసా సంస్థ ఫౌండర్ ఫాథర్ జూలియన్ పోలిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతాంగానికి ఆర్థికంగా తోడ్పాటు అందించడమే మథర్ తెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. మార్కెట్లో లభించే ప్రతి వస్తువును భవిష్యత్తులో ఈ సహకార సంఘం ద్వారా విక్రయించేలా కృషిచేస్తామన్నారు. జర్మనీ దేశ బృందం సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్మనీ దేశీయుల బృందం సభ్యులు పిర్ట్, ఇనా, అనిక, థమస్, రామన్నపేట రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ పూస బాల నరసింహ, జిల్లా డైరెక్టర్ చంద్రకళ, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పెద్దగోని వెంకటేశం, నాగు అంజయ్య, సంస్థ సీఈఓ ఆంజనేయులు, గన్నెబోయిన విజయ భాస్కర్, కళ్లెం భీమలింగం, పగడాల వేణుగోపాల్, జోగు నరసింహ, మర్ల పార్వతమ్మ, సిహెచ్ మల్లేశం, ఆర్ శంకరయ్య, మార్కెటింగ్ పవన్ అన్నంభొట్ల, ఎఫ్ఈఓ డైరెక్టర్లు మందడి గోపాల్ రెడ్డి, మంటి మల్లేష్, కనకబోయిన వెంకటేష్, రుద్రాల విక్కీ, పబ్బు మచేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



భువనగిరి నుండి ఆలేరుకు జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వస్తుండగా బస్ స్టాప్ సమీపంలోకి వచ్చే ముందే, ప్రయాణిస్తున్న బస్సులో నుండి ప్రమాదవశాత్తు ప్రయాణికుడు జారిపడగా తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన గురువారం ఆలేరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పురపాలక సంఘం బహదూర్ పేటకు చెందిన సంగి ఎల్లయ్య(55) భువనగిరి ప్రిన్స్ కార్నర్ హోటల్లో వర్కర్‌గా పని చేస్తున్నాడు. పని ముగించుకొని ఆర్టీసీ బస్సులో వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి పక్కనే ఉన్న డీసీఎంకు బలంగా గుద్దుకోవడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. కండక్టర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాద బాధితులని ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆర్టీసీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో జారిపడి ప్రమాదం జరిగినట్లుగా పలువురు తెలుపుతున్నారు. మృతుని భార్య నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రజనీకర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ ఉన్నారు.

హమాలీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్

నవతెలంగాణ-భువనగిరి



సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మె 2వ రోజు యథావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు గోద శ్రీరాములు మద్దత్తు తెలిపి మాట్లాడారు. సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశు రాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నవతెలంగాణ: ఎస్సై

నవతెలంగాణ-మోటకొండూరు



మండల కేంద్రంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఎస్సై పాండు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని వేగంతో వార్తలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నవతెలంగాణ పత్రిక పని చేస్తుందని దినదినాభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని సామాన్యులకు ఆలోచింపచేసి ప్రజలను చైతన్యపరుస్తుందని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ విలేకరి పుల్లే నరేష్, భూమండ్ల అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్



నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలోని మర్యాల జిల్లా పరిషత్ పాఠశాల, ప్రైమరీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో కూడిన ఉండాలని ఆయన మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేకతనిగా పెట్టాలన్నారు.మధ్యాహ్న భోజన ఏజెన్సీలు విద్యార్థులకు వండి పెట్టే అన్నం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామాంజనేయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొగురంపేట మధుసూదన్‌రెడ్డి, బుంగపట్ల గోపికృష్ణ, అవిశెట్టి శ్రవణ్ కుమార్ యాదవ్, చీర శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు విఠలయ్య మృతి

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంగరి విఠలయ్య(84) గురువారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విఠలయ్య సిరిపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం అధ్యక్షులుగా, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా, సిరిపురం చేనేత సహకార సంఘం డైరెక్టర్‌గా అనేక పదవులు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడినారని పలువురు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సు, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం, సిరిపురం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, శివ భక్త మార్కండేయ సంఘం నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసు, జెల్ల శ్రీనాదం, జెల్లా లక్ష్మీనారాయణ, రాపోలు పాపయ్య, రాపోలు సత్తయ్య, పున్న యాదగిరి, గంజి సత్యనారాయణ, అందే నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామపంచాయతీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం పార్టీ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడుగు లక్ష్మయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణలో టీడీపీ ప్రభుత్వం మరొకసారి రావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సామాన్య మానవులకు గ్రామాలలో ప్రజల సంక్షేమం ప్రజల అభివృద్ధి బాగు కొరకు పనిచేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నది ఇప్పటివరకు భారతదేశంలో 95 లక్షల సభ్యత్వ నమోదు జరిగిందంటే అతి బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ కోటికి పైగా సభ్యత నమోదు కార్యక్రమానికి లక్ష్యంగా పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ ఇట్టి కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ పాల్గొన్నారు మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ మారగోని జంగయ్య గౌడ్ పలసం అంజయ్య గౌడ్ సాయి రెడ్డి రామిరెడ్డి శంకరయ్య గౌడ్ చిన్న అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని రఘునాథపురం గ్రామంలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం భవనం వద్ద మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతమైంది. అనేకమంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు తదితర వాటికి పరీక్షలు నిర్వహించారు. మందులు కూడా ఉచితంగా పరీక్షలు చేసి పంపిణీ చేశారు. ఎవరికైనా రక్త పరీక్షలు, ఎక్స్రేలు, స్కానింగ్‌లు బలానికి మందుల, సీటి మెదడు, మోకాళ్ళకు, నడుముకి ఎం. ఆర్.ఐ. స్కానింగ్‌లు, ఆపరేషన్ లు అవసరమైన వారికి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగానే చేస్తామని డాక్టర్ల క్యాంప్ బృందం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మా గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్య బృందం వారు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ క్యాంపు ద్వారా 200 మందికి పేషంట్లకి అవసరం ఉన్న వ్యక్తులకు వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినందుకు రఘునాథపురం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి మాజీ మున్సిపల్ చైర్మెన్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-భువనగిరి

మాజీ మున్సిపల్‌చైర్మెన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మర్యాదపూర్వకంగా గురువారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పూల బొకేను అందించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను వారి వారి నివాసాల్లో కలిసి పూల బొక్కేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవా కార్యదర్శి, హేరేకార్ శ్రీనివాస్ చామల యువసేన జిల్లా అధ్యక్షులు, ఎండి ఖరీఫ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటాం

ఐజేయూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటామని ఐజేయూ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఇటీవల జర్నలిస్ట్ గాంధీ తండ్రి మృతి చెందడంతో ఆయన దశదిన కర్మలో పాల్గొని ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఏబీఎన్ రిపోర్టర్ గాంధీ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హరినాథ్, సాక్షి టీవీ సలిగంటి మురళి, వెలిశాల శ్రీనివాస్, చలిగంటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు

- 31 వరకు ఆపరేషన్ స్మైల్ : ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి అని సూచించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని ఎస్పీ అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హెూటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ,అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ కృష్ణవేణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

- బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్



నవతెలంగాణ-నల్లగొండ

విద్యార్థుల బాత్రూంలలో రహస్య కెమెరాల పట్ల నిర్లక్ష్యం వహించిన సీఎంఆర్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ గర్ల్స్‌హాస్టల్లో విద్యార్థుల బాత్రూంలో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు చిత్రీకరించి విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేస్తున్న వంట సిబ్బందిపై, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం యాజమాన్యాన్ని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్యన ఏదో ఒక చోట జరుగుతున్నా ప్రభుత్వం దృష్టి సారించక పోవడం శోచనీయమన్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు అవినీతికి అలవాటు పడి విద్యాసంస్థలపై తనిఖీలు చేయకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ ఘటనకు కారకులైన వంట సిబ్బందిపై, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన కాలేజీ యాజమాన్యంపై అనునిత్యం పర్యవేక్షించి ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, కంబాలపల్లి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కంచర్ల బ్రహ్మచారి, గోరిబి అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన నయీమ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద తీసుకుంటుండగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



సీఎంని కలిసిన ఐలయ్య

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, సీఎం సలహాదారులు నరేందర్ రెడ్డిని గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కరెంటోతూ శ్రీరామ్, నెట్టు శ్రీకాంత్ ఉన్నారు.

చేపూరి చెన్నయ్య మృతి బాధాకరం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చేపూర చెన్నయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలో చెన్నయ్య నివాసం నందు చెన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నయ్య మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, పెద్ది శెట్టి సుధాకర్, ఏర్కొండ రాము, రాజు నాయక్, గంధం సురేష్, మంగ్య నాయక్, ఏ కుల సురేష్, శంకర్ గౌడ్, కైసర్ ఖాన్, కోట్ల గదీష్ పాల్గొన్నారు.

ఆశీర్వదించిన మల్లేష్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదన్ పోచంపల్లి మండల కేంద్రంలోనిలోని గురువారం.బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్కా లింగస్వామి కూతురు విధిత కుమారుడు రూత్విక్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని ఆశీర్వదించిన భువనగిరి పార్లిమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచెర్ల రామకృష్ణ రెడ్డి, పోచంపల్లి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పార్టీ సుధాకర్ రెడ్డి గునిగంటి మల్లేశం పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్ క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను గురువారం సుధాకర్ పివిసి ఇండస్ట్రీస్ అధినేత, సుధా బ్యాంక్ చైర్మెన్ మీలా మహదేవ్ అవిష్కరించారు. అనంతరం టాస్కా సభ్యుల సమక్షంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డైరీని బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు శ్రీ కర్నాటి కిషన్ ఆవిష్కరించారు. ఇంకా తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మాస పత్రిక పిలుపు రంగినేని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టాస్కా జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్, కోశాధికారి బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సీనియర్ సభ్యులు కాకి మల్లారెడ్డి, దండా వెంకటరెడ్డి, గుంటకండ్ల ముకుందరెడ్డి, సరస్వతి బట్ల అన్నపూర్ణమ్మ, దాచేపల్లి సుజాత, గాజుల లక్ష్మి, కె.సుగుణమ్మ పాల్గొన్నారు.

ఆలేరు మండల పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గుడ్ల గూడెం గ్రామంలో గురువారం కేబీఆర్ గార్డెన్‌లో పద్మశాలి కుల సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా పద్మశాలి అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ అధ్యక్షత వహించగా, పద్మశాలి ఆలేరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకికింది మల్లేశం హాజరయ్యారు. అధ్యక్షులు సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి అంకం రాజు, కోశాధికారి -అంకం మల్లేశం, కార్యదర్శిల ఎలగందుల రామఋషి, కుర్రి మార్కండేయ, ప్రచార కార్యదర్శి ఎలగందుల సిద్దులు, కార్యవర్గ సభ్యులు- బేతి నరేందర్ , రచ్చ ఆంజనేయులు, చింత కింది నరసింహులు, మదూరి యాదగిరి, మదూరు పుండరీకం, ఎలగందుల రాజు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులు దాసి శంకర్, కటకం వెంకటేష్, సీసా శ్రీహరి, ఎలగందుల లక్ష్మీ నరసయ్య, నోముల వాసుదేవ్, రచ్చ రానర్సయ్యలని నియమించారు. ఈ కార్యక్రమంలో చింతకింది రామానుజం, పోషిఖంటి శ్రీనివాసు, ఆడెపు బాలస్వామి, బెతి రాములు ,చింతకింది మురళి, గుజ్జ అశోక్, బింగి నరసింహులు, మల్లయ్య, నరసింహులు, సంతోష్, పద్మశాలి కుల సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెరిగిన హమాలీ రేట్ల జీవోను విడుదల చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్



ఒప్పందం ప్రకారం పెరిగిన పౌరసరఫరాల హమాలీ కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్మికులకు పెరిగిన రేట్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లకోసారి జరిగే పౌరసరఫరాల రేట్ల ఒప్పందం కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిపోయిందన్నారు అక్టోబర్ నెలలో పౌరసరఫరాల అధికారులకు యూనియన్ నాయకులకు మధ్య చర్చలు జరిగి రేట్లు పెరిగినప్పటికీ నేటికి కూడా జీవో విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, గోదాం మేస్త్రి భద్రయ్య, కార్మికులు అశోక్, శ్రీనివాస్, పరమేష్, ముత్తయ్య, రవి ,బాలస్వామి, సైదులు, బలరాజ్, లింగయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : సివిల్ సప్లై హమాలీలు తమ డిమాండ్ల సాధన కోసం మండలకేంద్రంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా హమాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేయాలని, క్వింటాకు రూ.26 నుండి రూ.29 పెరిగిన రేట్లను జనవరి 2024 నుండి ఏరియర్స్ కలిపి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రఘు, శ్రీను, లింగస్వామి, గిరి, ఆనంద్, శివ, సైదులు, రాజు, అయోధ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్ల జీవో వెంటనే విడుదల చేసి సివిల్ సప్లై హమాలీ కార్మికుల కు రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం చండూరు సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద జరిగిన హమాలీ కార్మికుల నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై నాయకులు కక్కల నాగార్జున, పగిడిమర్రి రవి గంటేకంపు ధర్మతేజ కావాలి రాజు కారకుల నాగరాజు కావాలి సురేష్ కావాలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి :సివిల్ సప్లై హమాలీకు పెంచిన కూలీ రేట్ల జిఓ ను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్‌సుందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి రాజారామ్‌లు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఏఐటీయూసీ పిలుపు మేరకు తుంగతుర్తి సివిల్ సప్లై హమాలీ యూనియన్‌గోదాం అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక సమ్మెనుద్దేశించి మాట్లాడారు. ఈ మేరకు సివిల్ సప్లై హమాలీలకు కమిషనర్ మధ్యలో జరిగిన ఒప్పందంలో పెంచిన కూలీ రేట్లను అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుల రేట్లు జి ఓ అమలు చెసి ఏరియల్ అమలుచేసి రాష్ట్ర ప్రభుత్వ కార్మికులుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ లు. వెంకన్న, లక్షమయ్య, వీరస్వామి, ఎల్లయ్య, సురేష్, రవి, రమేష్, వెంకన్న, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాల బలోపేతానికి కృషి



- పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాను మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పీఏసీఎస్ రైతు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి, శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నట్లు ఆలేరు పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాను మల్లేశం అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం రైతు మహాజనసభ చైర్మన్ మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు, వీధి వ్యాపారులకు, రైతులకు రుణాలు అందించామన్నారు. దీంతో పీఏసీఎస్ ఖాతాదారులకు రైతులకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. కొలనుపాక , ఇక్కుర్తి పిఏసిఎస్ కు స్థలం కేటాయించబడిందన్నారు. సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ద్వారా సంస్థకు బస్తాకు రూ. 20 వచ్చిన ఎంతో ఆదాయం పెరుగుతుంది అన్నారు. గతంలో రైతులకు సేవ చేద్దామంటే ప్రభుత్వం నుండి సహకారం అనేది కాదన్నారు. ప్రస్తుతం రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటున్నాయన్నారు. వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతో సంఘం బలోపేతం అయితుందన్నారు. రైతు పండించిన ప్రతి పంట సంగం కొనే దశకు రావాలని చెప్పారు. ప్రస్తుత పాలవర్గం చేస్తున్న కృషిని అభినందిస్తున్నామన్నారు. పాలక పార్టీలు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ ఆలేరు పిఏసిఎస్ బలోపేతానికి డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారం మరువలేనిది అన్నారు. సంఘ సభ్యులు కోటగిరి పాండరీ, కోరుకొప్పుల కిష్టయ్య, సుదగాని సత్య రాజయ్య, ఎగిడి యాదగిరి, నాయిని రామచంద్రారెడ్డి, చెక్క వెంకటేష్ తో పాటు పలువురు సభను ఉద్దేశించి మాట్లాడారు. పీఏసీఎస్, సీఈఓ ఇందూరి వెంకటరెడ్డి పీఏసీఎస్ ఖర్చులు , అప్పులు, నిలువ బడ్జెట్ వివరాలు రైతులను సభను ఉద్దేశించి చదివి వినిపించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, డైరెక్టర్లు కే సాగర్ రెడ్డి ,బీసా కృష్ణంరాజు,మారుపెల్లి బిక్షపతి, ఆరె మల్లేశం, కూల సిదులు,గవ్వల నరసింహులు, దారెడ్డి శేఖర్ రెడ్డి, సముద్రాల కుమార్, సబితా బాపురెడ్డి, జనగాం వెంకట పాపిరెడ్డి, తెడ్డు ఆంజనేయుడు, పిఏసిఎస్ సూపర్వైజర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంధకారంలో ఆలేరు బైపాస్ జాతీయ రహదారి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి, పట్టణములోని ఉన్న బైపాస్ రోడ్డు విద్యుత్తు దీపాలు వెలగకుండా ఉండడంతో అంధకారంగా మారింది. చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి. విద్యుత్తు దీపాల మెయింటెనెన్స్ కాంట్రాక్టర్ విద్యుత్ దీపాలను పూర్తిగా కాలిపోయాయి. బాగు చేయకపోవడంతో జాతీయ రహదారంతా చీకటిమయమైంది. మెయింటెనెన్స్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. ఎక్కడో ఒకటి రెండు పోతే ఒకలా ఉంటుంది. కాంట్రాక్టర్ పనులలో లక్షలు దండుకొని, బాగు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. మొత్తం చీకట్లు కమ్ముకున్నాయి. ఒక విద్యుత్తు లైట్ కూడా వెలగకుండా పోయింది. దీపాల మెయింటెనెన్స్ కాంట్రాక్టర్ అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరేతిన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఆలేరు ప్రవేశం నుండి దాబా ఓటర్ల వద్ద, బదురుపేట రోడ్డు, జీడీకలు రోడ్డు , కంది గడ్డ తండా చౌరస్తా చివరి వరకు వేలగని విద్యుత్ దీపాలని నవతెలంగాణ పరిశీలించింది. ఏ ఒక్కచోట విద్యుత్ దీపాలు వెలగడం లేదు. విద్యుత్ దీపాలు పరిశీలించిన అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. బైపాస్ గుండా వచ్చే ప్రయాణికులకు ,ప్రజలకు విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లోనే రావాల్సి వస్తుంది. పట్టణంలో సైతం అదే పరిస్థితి నెలకొంది. వెంటనే విద్యుత్ దీపాలు బాగు చేసి, లిగేలా చూడాలని వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

పుల్లెముల దశరథ మృతి బాధాకరం

నవతెలంగాణ- చింతపల్లి

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన పుల్లెముల దశరథ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కుర్మేడ్ గ్రామంలో పుల్లెముల దశరథ మృత దేహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దశరథ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. దశరథ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మేడ్ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మల్లాచారి,కొప్పుల శివ రాజా,యాదయ్య ,ఇంద్రకంటి మహేష్ ,ఇమ్రాన్,శేఖర్,వర్కాల శ్రీకాంత్,బొడ్డు శివ,కురుమేటి వెంకటేష్,యాట శంకర్ మరియు పాల్గొన్నారు.

ఎంపీ రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని సుందర్‌నగర్‌లో కాంగ్రెస్ యువజన నాయకుడు పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, గుంజ కొండలు, వేముల నాగరాజు, సురేందర్, నాగయ్య పాల్గొన్నారు.

బ్యాంక్ వినియోగదారులకు తప్పని తిప్పలు

- 6 రోజులు గడుస్తున్నా అందని సేవలు
- టెక్నికల్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు

నవతెలంగాణ-మోటకొండూరు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనమైనందున ఖాతా దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. మండల కేంద్రములో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు ఉదయం నుంచి బ్యాంకుకు బారులు తీరారు. 4 రోజుల సేవలకు అంతరాయం తొలగిందని అనుకున్నప్పటికీ 6 రోజులు గడుస్తున్నా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి ఖాతా దారులు పలుమార్లు బ్యాక్ అధికారులను సంప్రదించినా ఫోన్‌పే, గూగుల్‌పే పని చేయడం లేదఅని వారు ఆధార్ 6 అంకెలు నమోదు చేసి ప్రయత్నించినప్పటికీ టెక్నికల్ సమస్య ఓటిపి వంటి పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ఖాతా దారులు చేసేదేమీ లేక సాయంత్రం వరకు వేచి చూసినప్పటికీ ఫలితంలేదు. కావున త్వరితగతిన సమస్యను పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

బ్యాంకుకు ఉదయం వచ్చా.. సాయంత్రమైంది: మారబోయిన సురేష్ (ఖాతాదారుడు)



నేను మహబూబ్ పేట నుండి ఉదయం 11 గంటలకు బ్యాంక్ వద్దకు వచ్చి అధికారులను ఫోన్ పే గూగుల్‌పే గురించి సంప్రదించినప్పటికీ వారు టెక్నికల్ సమస్య వస్తుందన్నారు. కొత్త ఎటిఎం ఇవ్వమన్నా అవి అందుబాటులో లేవని అధార్ 6 అంకెలతో అవుతుంది సమయం పడుతది అనడంతో సాయంత్రం వరకు వేచి చూసినప్పటికీ ఫలితం లేదు. బ్యాంకు సేవలు త్వరగా అందుబాటులోకి తేవాలని కోరుతున్నాను.

బ్రహ్మకుమారి సమాజాల సేవలు అభినందనీయం

- మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రతి వ్యక్తిలో సుగుణాలను జాలి, దయ, కరుణ అనురాగాలను పెంచే ఆధ్యాత్మిక చింతనకు బ్రహ్మకుమారి సమాజాలు సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక బ్రహ్మకుమారి మఠంలో బ్రహ్మకుమారి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 1930లో హైదరాబాదులో సింధులో ఉద్భవించిన ఒక ఆధ్యాత్మిక ఉద్యమం అని లేఖరాజ్ చేత స్థాపింపబడిన ఈ సంస్థ జాతీయత మరియు మతం లింగ బేధాలతో ఉన్న మానవ శరీరాన్ని ముందుకు వెళ్లడానికి గల ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ సంవత్సరం సభ్యులు స్వభావారీత్యా మంచి వారికి భగవంతుడు మంచి చేస్తాడని సిద్ధాంతాన్ని నమ్ముతారన్నారు. సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి అనిల్ మాల్యాద్రి కౌన్సిలర్ దొంగరి మంగమ్మ సులువ చంద్రశేఖర్ పి నాగేంద్రబాబు పారాసాయి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల మానవహారం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సమగ్ర ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో భాగంగా 24వ రోజు సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త సంవత్సరంలోనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవహారం నిర్వహించారు. అక్కడి నుండి జిల్లా విద్యాశాఖ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు 7 కిలోమీటర్లు శాంతియుత మహార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురీ కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ24 రోజులుగా శాంతియుతంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వానికి తమ వేదనను తెలియజేస్తున్నా స్పందించట్లేదన్నారు. తక్షణమే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్, నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి, యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు



- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జనవరి 3, 4 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కోరారు. గురువారం నల్గొండలో జరిగిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జనవరి 3, 4 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టాలన్నారు గత పది ఏండ్లుగా నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలు మంజూరు చేయాలన్నారు. అత్యధికంగా యువత కలిగిన దేశం నేడు నిరుద్యోగ సమస్యతో సంక్షోభంలో కొట్టు మిట్టాడుతుందన్నారు వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని నోటిఫికేషన్ వేసి చేయాలని భర్తీ చేయాలని యువతనంత ఏకం చేసే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. బాధ్యతయుతమైన డివైఎఫ్ఐ సంఘంగా యువతను చైతన్యం చేస్తూ డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు రఘువరన్, కార్తీక్, రాము తదితరులు పాల్గొన్నారు.

వాహనాలని తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను గురువారం విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ గంట రాజు మాట్లాడుతూ...అధిక శబ్దాలను ఇచ్చే సైలెన్సర్లు వాడవద్దని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరావద్దన్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాలతో విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. త్రిబుల్ డ్రైవ్ చేయవద్దని, మద్యం సేవించి వానాలను నడపవద్దని, ఎలిమెంట్ ధరించాలని సూచించారు. విరిగిపోయిన నెంబర్ ప్లేట్లు, ఇన్ ప్రాపర్ నెంబర్ ప్లేట్లు వాడవద్దన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, అనిల్, సైదులు, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను పటిష్టంగా అందించాలి

- పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కన్సల్టెంట్ శ్రీనివాస్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కన్సల్టెంట్ శ్రీనివాస్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీణతో కలిసి సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్సిలో వైద్య సేవలను పటిష్టంగా అందించాలని, రోగులకు వైద్యం సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి డాక్టర్ యామిని శృతి, హెచ్ ఏ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంకు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో, ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల పై, పలు సమస్యల పై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సీఎం రేవంత్ రెడ్డితో చర్చించారు.

జిల్లాకు ప్రఖ్యాతలు తీసుకొచ్చేలా అధికారులు పని చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నూతన సంవత్సరంలో నల్గొండ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేలా అధికారులు, సిబ్బంది పని చేయాలనికలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆమె జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలను, పూల మొక్కలు, బెడ్ షీట్లు, నోట్ పుస్తకాలు అందజేసి సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ జిల్లాలో సమర్ధవంతులైన, బాధ్యత కలిగిన అధికారులు, సిబ్బంది ఉన్నారని, అందువల్లనే గత సంవత్సరం ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు,సామాజిక, ఆర్థిక ,రాజకీయ, సమగ్ర కుటుంబ సర్వే వంటి అంశాలలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులను ఆమె అభినందించారు. ఇదే వరవడిని ఈ ఏడాది సైతం కొనసాగించి నల్గొండ జిల్లా చరిత్రలో మిగిలిపోయే విధంగా పనులు చేయాలన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది వారి పనులలో ప్రతిరోజు పురోగతి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం అన్ని అంశాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగమంతా పూర్తి బాధ్యతతో పనిచేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అమరేందర్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.7వేల విలువ చేసే బెడ్ షీట్స్ అందజేత

జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను.జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం ద్వారా అనాథలు, వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధుల ప్రయోజనార్థం సుమారు రూ.7వేల విలువ చేసే బెడ్షీట్లను "లెక్టర్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారుల సంఘం పూర్వ అధ్యక్షులు ఎండి ముసిబుద్దిన్ జిల్లా కార్యదర్శి బాలరాజు రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు అమరేందర్‌గౌడ్ ట్రెజరర్ సందీప్‌రెడ్డి ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, జిల్లా అధికారులు, కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కార్యాలయం ఏవో మోతిలాల్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ టెట్ పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

గురువారం ఈనెల 20 వరకు నిర్వహిస్తున్న ఆన్లైన్ టెట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్ లో ఉన్న ఎస్పిఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆన్లైన్ టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షకు కేటాయించిన అభ్యర్థులు, హాజరైన అభ్యర్థులు, గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెట్ పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలలో పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు 2 విడతల్లో ఆన్లైన్ ద్వారా టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం నిర్వహించిన పరీక్షను ఆమె తనకి చేశారు. ఈ కేంద్రానికి 180 మంది అభ్యర్థులను కేటాయించగా, గురువారం నాటి ఉదయం పరీక్షకు 118 మంది హాజరైనట్లు నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు .మొదటి రోజు జిల్లాలో నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లా కలెక్టర్ వెంట డీఈఓ బిక్షపతి, తదితరులు ఉన్నారు.

విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారికి నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లను పంపిణీ చేశారు. కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని చెప్పారు. కేజీబీవీ పాఠశాలతో పాటు, పరిసరాలను, వంటగది అన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా భోజనం నాణ్యతగా ఉండాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ఈ కేజీబీవీలో సుమారు 230 మంది విద్యార్థినులు ఉండగా, తరగతి గదుల కొరత ఉందని,గతంలో పాఠశాల సందర్శన సందర్భంగా గమనించిన జిల్లా కలెక్టర్ పై భాగంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పడమే కాకుండా, అదనపు తరగతి గదులను మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే ఆదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ పద్మ ,ఎంపీఓ సుమలత, ఎంఈఓ పద్మ తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పాల శీతల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల నాయకులకు కార్మికులకు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12, వేల రూపాయలు ఇస్తామని చెప్పిందని లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని అదేవిధంగా భూమి లేనటువంటి వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనిలో వంద రోజులు పని పొందిన వారై ఉండాలని ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్బుక్ ఆధారంగా పథకానికి ఎంపిక చేయబోతుందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని దీని కారణంగా కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది భూమిలేని లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ కూడా ఒకేసారి మొదటి విడతలోని నిధులను కేటాయించి 12వేల అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుడుగుండ్ల రాములు, జిల్లా కమిటీ సభ్యులు పోలే యాదయ్య, మండలి లక్ష్మయ్య, వెంకటయ్య, కొండ్రెడ్డి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కె. చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మణ్ నాయక్, ఐద్వా సంఘం మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ, రైతు సంఘం నాయకులు కావలి కృష్ణయ్య, ఆర్. సత్యనారాయణ, చారి, గిరిజన సంఘం నాయకులు ఎం. చందు నాయక్, రాము నాయక్, కొర్ర దినేష్, చరణ్ నాయక్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి, పీఆర్సీ ప్రకటించాలి

నవతెలంగాణ-రాజపేట

పీఆర్సీని ప్రకటించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాజపేట మండల విద్యావనరుల కేంద్రం ముందు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మండల కార్యవర్గం నాయకులతో కలసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఎంఈఓ చందా రమేష్ చేతుల మీదుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు, రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎం. శశికుమార్, జిల్లా కార్యదర్శి పి. రాంప్రసాద్ ఉపాధ్యాయులు వీరస్వామి, ఎండి గౌస్ పాషా, శ్రీకాంత్, రజిత, మండల బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కన్నా, అరుణకుమారి, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ కె.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మండల విద్యాధికారి కె.శ్రీనివాస్ టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వడిత్య రాజు, మండల శాఖ అధ్యక్షులు ఎరనాగుల సైదులు, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు ఎం.నాగమణి, సీనియర్ నాయకులు పి.అంజిబాబు, కె.రమణ, ఎ.అమృతయ్య, సేవ్యా మండల నాయకులు ఎస్.కే.జానీపాష, సత్యనారాయణ, ఆర్.విజయలక్ష్మి, నరేషా చారి ఉపాధ్యాయులు భాను, వెంకటేశ్వర్లు, రాములు, సరోజినీ దేవి, గౌసియా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం


నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని వింజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంతం సంజీవ రెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం వింజమూర్ గ్రామంలో బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య, నాయకులు ఉజ్జయిని రఘురాం రావు,కుంభం శ్రీశైలం, దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహన్, వాంకుడావత్ బాల్ సింగ్,రమావత్ బిచ్య నాయక్,చందర్ నాయక్, రమావత్ శంకర్ నాయక్,సిమర్ల కృష్ణ యాదవ్, నిమ్మ శంకరయ్య, ఆరెకంటి మురళి, ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి కుమార్, కర్నాటి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని రెడ్లరేపాక శివారులోని 273 సర్వే నంబర్‌లో అదే గ్రామానికి చెందిన వ్యక్తులు కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఆభూమిని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటుచేసి అక్రమార్కుల నుండి కాపాడాలని ఆ గ్రామస్థులు గురువారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన సూర్యనారాయణ, నోముల మల్లేశం, దేశబోయిన మల్లేష్, పంతంగి కిష్టయ్య, బద్దం నర్సింహా, సిరికొండ జహంగీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

మండలకేంద్రంలోని స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్,డైరీని గురువారం మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్ రెడ్డి, చండూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సుధారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామలింగయ్య మాట్లాడుతూ మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన సైదులు ఉపాధ్యక్షురాలు మమత మాజీ ఉపాధ్యక్షురాలు నారిమల్ల ప్రభావతి ఉపాధ్యాయులు గిరి సతీష్ ప్రవీణ, సంతోష పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశం దంపతులకు వేద ఆశీర్వచనం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులకు నకిరేకల్ పరిసర ప్రాంతాల ధూప దీప నైవేద్య అర్చకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన నివాసంలో వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఇంటికి వచ్చిన అర్చకులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే దంపతులు తమ కుమారుడు విపుల్ కుమార్ చేతుల మీదుగా బహుకరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన సేవలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-చండూరు



విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన సేవలు అందించేది కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మండలంలోని బోడంగిపర్తి గ్రామంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్, వంటగదిని, బాత్రూంలను, డ్రైనేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థుల సంఖ్యను పరిశీలించి విద్యార్థులు ఏయే ప్రాంతాల నుండి వచ్చారని ఆరాతీశారు. భోజనంలోకి ఎటువంటి కూరగాయలు వాడుతున్నారు, నూనె ఏ కంపెనీ వాడుతున్నారు, అనే విషయాల పై క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిలోకి వెళ్లి వండిన అన్నం, కూర, సాంబారు, పెరుగును పరిశీలించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వంట చేసే పాత్రల్ని మార్చాలన్నారు. పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునేలా కొన్ని మార్పులు సూచనలు చేశారు. విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న విషయాన్ని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఐదవ తరగతి నుండి అమ్మ నాన్నలను వదిలిపెట్టి ఇంత దూరం వచ్చి చదువుకుంటున్న మీకు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన భోజనం అందించడం మా పైన, మా ప్రభుత్వం పైన ఉందని అన్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో బోడంగిపర్తి పాఠశాల లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, మీరందరూ బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామిరెడ్డి, తహసీల్దార్ దశరథ, మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,కుంభం శ్రీనివాస్ రెడ్డి, దోటి వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, పల్లె వెంకన్న, సుజావుద్దీన్ సాపిడి రాములు, వెంకట్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లోని ప్రభుత్వ పాఠశాలలను గురువారం పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి తరి రాము సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం పైలాన్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులు సొంత ఖర్చుల తో నూతన సంవత్సర కానుకగా విద్యార్థులకు టైలు, బెల్టులు ,ఐడి కార్డులను, కంపాస్ బాక్సులను పంపిణీ చేశారు. అనంతరం ఎస్ వి ఎ ఆర్ మోడల్ స్కూల్‌ను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో పరీక్షల గురించి తగు సూచనలు చేశారు. ఎస్వీఆర్ మోడల్ స్కూల్ నందు సెల్ఫ్ డిఫెన్స్ తరగతులను పరిశీలించారు. వీరితోపాటు ప్రధానోపాధ్యాయులు శేషు తదితరులు ఉన్నారు.

ట్రేసా జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నూతన సంవత్సరం 2025 ట్రేసా జిల్లా క్యాలెండర్‌ను మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం రాత్రి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, తహశీల్దార్ హరిబాబు, మిర్యాలగూడ, డివిజన్ అధ్యక్షులు హాజీ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సందీప్, జమాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాడ్మింటన్‌లో గోల్డ్ మెడల్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన ఎస్ సారిక ప్యారా బ్యాడ్మింటన్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది. నల్లగొండలో డిసెంబర్ 16న నిర్వహించిన జిల్లాస్థాయి గేమ్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈనెల 1,2తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన సీఎం ప్యారా స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ లో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. సారిక నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గోల్డ్ మెన్ సాధించడం పై కృష్ణ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నూతన దుకాణాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నవ్య రెస్టారెంట్‌ను గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంబి ంచారు. అనంతరం పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బెల్లం టీ స్టాల్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనగామ లయన్స్ క్లబ్, గ్రేటర్ జనగామ సంస్థ ఆధ్వర్యంలో, ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పదవ తరగతి విద్యార్థులకు, స్టడీ మెటీరియల్, కంపాక్స్ బాక్స్ ల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ పరశురాములు, మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక చైతన్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలు విలువలను పెంపొందిస్తూ, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుటలో లయన్స్ క్లబ్ సేవలు అనిర్వేచనీయమని చెప్పారు.ముందు ముందు జనగాం గ్రేటర్ ప్రెసిడెంట్ బూడిద శ్రీనివాస్ పాఠశాలలో ఉపాధ్యాయులే కాబట్టి, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా క్లబ్ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, రాజబోసు, శ్రీనివాస్, శ్రీకాంత, రమేష్ బాబు, రామకృష్ణ, రమణచారి, లక్ష్మీ నారాయణ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల వెంకటరమణకు అవార్డు

నవతెలంగాణ-నకిరేకల్

వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నకిరేకల్‌కు చెందిన ఉప్పల వెంకటరమణ ఉత్తమ అవార్డు లభించింది. ఈ అవార్డును సూర్యాపేటలో జరిగిన క్లబ్ సమావేశంలో జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ చేతుల మీదుగా అందజేసినట్లు వెంకటరమణ తెలిపారు. ఆయనకు అవార్డు రావడం పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త నీలం బాబురావు ఇటీవల అకాల మరణం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గురువారం బాబురావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ నీలం లలితకు ఆర్థిక సహాయం రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, చిల్లరి స్వామి, నలబోలు ధర్మేందర్, వలమల బిక్షపతి, నీలం నరేష్, నీలం సుమన్, కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని అవంతీపురం గ్రామంలో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొంగరాల కిరణ్, వస్కుల గోపి, కుక్కల సురేష్, వస్కుల నాగేష్, శ్రీకాంత్, ఇరుగు సతీష్, హరితేజగౌడ్, కిట్టు, సైదులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హాలియాలో త్వరలో ప్రారంభ మయ్యే తులసి హాస్పిటల్‌లో రక్తదాన శిబిరంలో పెద్దవూర మండలం నాయినవానికుంట గ్రామానికి చెందిన సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేకల శ్రీకాంత్ గురువారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయమార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాకునూరి నారాయణ, కుందూరు వెంకటరెడ్డి, మున్సిపాలిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజ రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

త్రిపురారం : పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకుపండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి,దనావత్ భాస్కర్ నాయక్ మార్తి భరత్ రెడ్డి, ధన సింగ్ నాయక్, గోపగాని శ్రీనివాస్ అనుమల నర్సిరెడ్డి ,దూళిపాల రామచంద్రయ్య ,అనుముల అనంతరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుమల వెంకటరెడ్డి ,అలంపల్లి జానయ్య , ఎంపిటిసి అనిల్ , పిబి రవి, మర్ల అనిల్ కుమార్ రెడ్డి, ,తదితరులు పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గురువారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడతూ కిసాన్ మోర్చా డబ్బులు రూ.6వేల నుండి రూ. 10 వేలకు పెంచడం హర్షనీయమన్నారు. భారత దేశ వ్యవసాయ రంగ ప్రగతికి ఇది ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను కోసం అనేక సంక్షేమలు ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శీను నాయక్, కయితీ బాల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బింగి శ్రీనివాస్, మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచంద్రం, బురుగు శేఖర్ రెడ్డి, జెన్న సిద్ధులు, లక్ష్మణ్, ఉపేందర్, ఐరేని శ్రీధర్, శంకర్, మార్కశివ, మహిళ మోర్చా అధ్యక్షరాలు బూరుగు మౌనిక, బూర్గు రాణి, కాకర్ల నవీన్, సిల్వర్ ఆంజనేయులు, బూరెలు శ్రీనివాస్, గొర్రె అంజయ్య, బండి సిద్ధులు పాల్గొన్నారు.

జాతీయ పంచమ మహాసభకు ఆహ్వానం

నవతెలంగాణ-చండూరు

ఈనెల 11న పిఠాపురంలో నిర్వహించబోయే హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ పంచమ మహాసభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ ప్రముఖ్ ఇడికోజు రాఘవేంద్ర చారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను చండూరు మండల విద్యాధికారి ఊటుకూరు సుధాకర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. తపస్ చండూరు మండల అధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్ కరపత్రాలను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షులు మహేష్ డేగల ఆధ్వర్యంలో నిర్వహించబోయే జాతీయ రాష్ట్ర కార్యవర్గాల ఎన్నికలకు ఉభయ తెలుగు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక యానం ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమలానంద భారతి, శ్రీనివాసానంద భారతి, మైసూరు వేద పండితులు, జాతీయ హిందూ ప్రముఖులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భావండ్ల వీరేశం, గంట వెంకటేశం, సుధీర్ బాబు,రామలింగయ్య,వెంకట్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, సైదులు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచిన కూలిరేట్లను అమలు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

సివిల్ సప్లై హమాలీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీవోను విడుదల చేయాలిని డిమాండ్ చేస్తూ కార్మికులు గురువారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. హమాలీ స్వీపర్లకు, కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకేసారి కూలి రేట్లు పెంచారన్నారు. జనవరి 20, 24 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వవలసి ఉందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, మోత్కూరు, చౌటుప్పల్, రామన్నపేట, ఆలేరు గోడౌన్ లలో సుమారు 100 మందికి పైగా హమాలీలు, స్వీపర్లు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు శివరాత్రి సమ్మయ్య, బండ స్వామి, తోటకూర అంజయ్య, మోటి నగేష్, ఏనుగ అచ్చాలు, గొరిగి రవి, పెంటయ్య, మోటి వెంకటేష్, ఉప్పలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

